విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   మంగళవారం 21 జనవరి 2025  పేజీలు : 4  వెల : 2.00


## దావోస్ లో తెలుగు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు



స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్తుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది.జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. 2025, జనవరి 20వ తేదీ ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

## గ్రామసభలను విజయవతంగా నిర్వహించాలి...




**–జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 ( మన వార్త ప్రతినిధి )**

ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు.గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి.చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి, ఇది నిరంతర ప్రక్రియ.గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు,ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు. చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఒక్క పసుపు బోర్డు ఏర్పాటుతో అన్నీ మారిపోవు




సంక్రాంతి గిఫ్ట్ గా పసుపు బోర్డు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే దానిని బీజేపీ కార్యక్రమంగా నిర్వహించడాన్ని ఆక్షేపిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి జిల్లాకు చెందిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు రాకేశ్?రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ సమక్షంలో బోర్డును ప్రారంభించడం కరెక్టు కాదన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్?రావు, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలందరినీ పిలవాల్సిందన్నారు. ఆదివారం నిజామాబాద్ లో బీఆర్ఎస్ ఆఫీసులో మీడియాతో కవిత మాట్లాడారు. ఒక్క పసుపు బోర్డు ఏర్పాటుతో అన్నీ మారిపోవన్నారు. విదేశాల నుంచి పసుపు దిగుమతిని తగ్గించుకోవాలని, అవసరమైతే పూర్తిగా రద్దు చేసుకోవాలన్నారు.క్వింటాల్ పసుపునకు రూ. 15 వేల గిట్టుబాటు ధర ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. తాను ఎంపీగా గెలిచిన తరువాత పసుపు బోర్డు కోసం అలుపెరుగని పోరాటం చేశానని చెప్పారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీని కలవడమే కాకుండా పార్లమెంట్‌లో అనేక సార్లు ఈ అంశంపై మాట్లాడి ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టానని పేర్కొన్నారు. ఆ టైంలో ఇప్పటి ఎంపీ అర్వింద్ పాలిటిక్స్?లోనే లేరని తెలిపారు. "2019 లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా ఎన్నికైన ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు తెస్తానని అర్వింద్ బాండ్ పేపర్ రాసిచ్చి స్పైస్ బోర్డుతో సర్దుకోమని చెప్పారు. పసుపు బోర్డు కంటే స్పైస్ బోర్డే ఎక్కువన్నట్లు మాట్లాడారు. మరిప్పుడు పసుపు బోర్డు ఎందుకు ఏర్పాటు చేశారు?' అని కవిత నిలదీశారు.

## హత్య కేసులో నిందితురాలు గ్రీష్మకు
# కేరళ కోర్టు మరణశిక్ష




కేరళలో సంచలనం సృష్టించిన షారన్ రాజ్ హత్య కేసులో నిందితురాలు గ్రీష్మకు కేరళ కోర్టు మరణశిక్ష విధించింది. 2022 అక్టోబర్‌లో ప్రియుడు షరోన్ రాజ్‌కు విషమిచ్చి హత్య చేసినందుకు దోషిగా తేలిన గ్రీష్మకు మరణశిక్ష విధించింది.అంతేగాకుండా సాక్ష్యాలను నాశనం చేసినందుకు ఆమె మామ నిర్మల్ కుమార్ కు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే ఆమె తల్లి సింధును నెయ్యట్టింకర కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఇది అరుదైన కేసని..అందువల్ల ఆమె వయసును పరిగణలోకి తీసుకోలేమని చెబుతూ మరణశిక్ష విధించింది.జనవరి 17న గ్రీష్మను దోషిగా నిర్ధారించిన తిరువనంతపురం అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్ట్.. జనవరి 20న తీర్పు వెల్లడించింది.కేరళలోని పరశాలలోని తిరువనంతపురం శివారు ప్రాంతానికి చెందిన షరోన్ రాజ్2022 అక్టోబర్ 25న మరణించాడు. అయితే అతని మృతిపై విచారించగా విషప్రయోగం చేసినట్లు తేలింది. గ్రీష్మ తన ప్రియుడు షరోన్‌తో రిలేషన్‌షిప్ ను బ్రేక్ చేయడానికి పక్కా ప్లాన్ ప్రకారం ఈ దారుణానికి ఓడిగట్టింది. 2022 అక్టోబరు 14న తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలోని రామవర్మంచిరైలో ఉన్న తన ఇంటికి గ్రీష్మ షారోన్‌ను రప్పించి విషం కలిపిన ఆయుర్వేద డ్రింక్ ను అతనికి ఇచ్చింది.గ్రీష్మ తల్లిదండ్రులు ఆమెకు మరొకరితో వివాహం నిశ్చయించడంతో అతన్ని వదిలించుకోవడానికి ఆమె అలా చేసింది. విష ప్రయోగం జరగడంతోనే షారోన్ అవయవాలు క్షీణించి చనిపోయాడాని డాక్టర్లు తేల్చారు. అప్పట్లో ఈ ఘటన సంచలనం రేపింది. దీంతో 2022 అక్టోబర్ 31న గ్రీష్మ, ఆమె మేనమామ,తల్లిని పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా నేరాన్ని అంగీకరించారు. దీంతో కోర్టులో వాదోపవాదనల తర్వాత కోర్టు 2025 జనవరి 20న గ్రీష్మకు ఆమె మేనమామకు శిక్ష విధించింది. తల్లిని నిర్దోషిగా పరిగణిస్తూ తీర్పునిచ్చింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### తెలంగాణలో కొనసాగుతున్న చలి తీవ్రత
## ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్




సంక్రాంతి పండుగ ముగిసినా, తెలుగు రాష్ట్రాలను చలి వదలడం లేదు. ముఖ్యంగా తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోయి, ప్రజలు ఆహారపు జాగ్రత్తలు పాటించేందుకు, వేడి బట్టలు ధరించేందుకు మక్కువ చూపుతున్నారు.ఆరెంజ్ అలర్ట్ జారీ తెలంగాణలో సోమవారం తెల్లవారుజాము నుంచి చలి తీవ్రత అధికంగా నమోదు కావడంతో వాతావరణ శాఖ ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదాహరణకు, ఆదిలాబాద్ జిల్లాలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వివరించింది.పెరిగిన చలి తీవ్రత కారణంగా ప్రజలు ఉదయాన్నే ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. ముఖ్యంగా మార్నింగ్ షిఫ్ట్ ఉద్యోగులు, వాహనదారులు, విద్యార్థులు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మార్గమధ్యంలో వడగాలి, చలి దెబ్బలకు తమ ఆరోగ్యం దెబ్బతింటుందేమోనన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది.వాతావరణ శాఖ ప్రకారం, ఈ చలి పరిస్థితులు శివరాత్రి వరకు కొనసాగుతాయని అంచనా వేస్తున్నారు. ఆ తరువాత నుంచే ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని చెబుతున్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం, ప్రజలు ఉదయం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వేడి బట్టలు, మఫ్లర్‌లు, గ్లోవ్స్‌ను ధరించడం వల్ల చలితో సమర్థంగా పోరాడవచ్చు. మరింత చలి తీవ్రత ఉన్నప్పుడు అనవసరంగా బయటకు వెళ్లకుండా ఉండడం ఉత్తమం.తెలంగాణలో కొనసాగుతున్న ఈ చలి తీవ్రత ప్రజల నిత్యజీవనంలో పెద్దగా ప్రభావం చూపుతోంది. అయితే, ప్రభుత్వం, వాతావరణ శాఖ సూచనలను పాటించడం ద్వారా ఈ పరిస్థితులను అధిగమించవచ్చు.

# పేదల వైద్యానికి భరోసా సిఎంఆర్ఎఫ్



**–డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి...**

**జహీరాబాద్, జనవరి 20 (మన వార్తా):** పేద ప్రజల వైద్యానికి సిఎంఆర్ఎస్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అనారోగ్య బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి అన్నారు. సోమవారం జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామ లబ్ధిదారుడికి కె గోవర్ధన్ 60 వేల రూపాయల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు వారి ఆర్థిక పరిస్థితులు బాగులేక కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, చిరాగ్ పల్లీ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి...




**కల్వకుర్తి.జనవరి 20 మనవార్త ప్రతినిధి**

కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, మై భారత్ జిల్లా యువజన క్రీడా సర్వీసులు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఇంటర్ కళాశాల లో యువత నాయకత్వం మరియు సమాజ అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గారు విచ్చేసి మాట్లాడుతూ వివేకానందుడు చెప్పిన మాటలు అయన జీవిత చరిత్ర యువతకు ఆదర్శం అని కళాశాల వయస్సు నుంచే ప్రతి ఒక్కరు సమాజం పై అవగాహన పెంచుకోవాలి అని రాజకీయం, రాజ్యాంగ పై పట్టు సాధించాలి అని కోరారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం,మత్తు పదార్థాలకు బానిస కావొద్దు అని ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడాలి అని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమల్లో పాల్గొనాలి అని ముఖ్యంగా గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడలు,ఏఐ టెక్నాలజీ పై దృష్టి సాధించాలి అని సూచించారు. అనంతరం కళాశాలలో ఉత్తమ విద్యార్థి వెంకటేష్ కు అవార్డు ప్రధానం చేయడంజరిగింది.కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ వేణు,లెక్చరర్స్ సదానందం గౌడ్, రమాకాంత్, బీమేష్,రాజేష్, శ్రీనివాస్,లక్ష్మికాంత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



**–అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక , సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలు ప్రతి బింబించేలా స్టాల్స్ , శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ , వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి , భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , మున్సిపల్ కమిషనర్ రామాంజులా రెడ్డి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టాం



**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం రోజు మోటకొండూర్ మండలం మాటూరు గ్రామంలో రైతు భరోసా , రేషన్ కార్డు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఇప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఎంపిక కూడా అంతే ముఖ్యమన్నారు. భూభారతి (ధరణి ) పోర్టల్ నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శాంతి లాల్ , ఎంపీడీవో ఇందిరా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు కటాఫ్ ఇల్లున్న సరే మళ్లీ చాన్స్..



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో ప్రస్తుతం సర్వేల హడావుడి నడుస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రభుత్వం ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తోపాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేసిన విషయం తెలిసిందే. వీటి అమలు కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కోసం కూడా..సర్వేలు నిర్వహించారు. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక ప్రకటన చేసింది. మొదటి విడతలో.. ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యం కల్పించిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లకు కటాఫ్ ప్రకటించింది. ఇప్పటికే ఓసారి పేదల కోసం ప్రభుత్వం కట్టించే ఇంటిని పొందిన లబ్ధిదారులు.. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటిని పొందేందుకు అర్హులు కాదని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రకటనకు ప్రభుత్వం మరో కీలక సవరణ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల కోసం..1994 సంవత్సరాన్ని కటాఫ్ గా నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఈ సవరణతో 1994 కు ముందు ప్రభుత్వ పథకంలో ఇంటి నీ పొందిన నిరుపేదలు కూడా ఇప్పుడు ఇందిరమ్మ పథకంలో మరోసారి ఇంటి కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని సర్కార్ నిర్ణయించినట్లు సమాచారం. ఆ కటాఫ్ సంవత్సరం తర్వాత 1995 నుంచి ప్రభుత్వం ద్వారా ఇండ్లు పొందిన లబ్ధిదారులు మాత్రం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అనర్హులవుతారని చెబుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఆయితే అప్పుడు సాచురేషన్ పద్ధతిలో ఇండ్లు మంజూరు చేశారు. కాగా..2004 నుంచి 10ల వ్యవధిలో తెలంగాణలో దాదాపు 19 లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చినట్లు సమాచారం. అయితే ఆ మధ్యకాలంలో ప్రభుత్వం ద్వారా ఇండ్లు పొందిన వారు.. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి మళ్లీ దరఖాస్తు చేసుకోవడానికి వీలు లేదని ప్రభుత్వం తేల్చేసింది. ఈ పథకం కింద ఇండ్లు పొందిన వారి పూర్తి వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నందున.. ఆ లబ్ధిదారులకు మళ్ళీ ఇల్లు కేటాయించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆధార్ నెంబర్ తో కూడా లబ్ధిదారుల వివరాలను అనుసంధానించినందున వడపోత సులభంగా జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే..1995 కు పూర్వం అర్బన్ పర్మనెంట్ హౌసింగ్ , రూరల్ పర్మినెంట్ హౌసింగ్ పేరుతో ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందేది. ఆ సమయంలో లబ్ధి పొందిన ప్రజలకు గ్రామాలలో పెంకుటిండ్లు నిర్మించి ఇచ్చారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం కూడా ఇందిరమ్మ అవాస్ యోజన పేరుతో పేదరా ఇంటికి ఆర్థిక సహాయం అందించింది. అయితే.. ఇలాంటి పథకాల్లో లబ్ధి పొందిన వారు ఇప్పుడు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఆ ఇండ్లన్నీ దాదాపు పెంకుటిల్లే కావడం.. వాటికి 30 ఏళ్లు నిండడంతో అవి ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ఉంటాయని అభిప్రాయాలు వ్యక్తమవుతుండడంతో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. మొదటి విడుదల సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించినందున 1994 కు ముందు ఇండ్లు పొందిన వారు కూడా అర్హులవనున్నారు. ఇప్పటికీ ఆ ఇండ్లలోనే ఉంటున్న వారికి.. దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు అధికారులు చెబుతున్నారు.

# సుజాత నగర్ మండలంలోని ఏడుగ్రామపంచాయతీలనుకొత్తగూడెం.కార్పొరేషన్లోకలపొద్దు




**–రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట కార్పొరేషన్ విలీన గ్రామ పంచాయతీల ప్రజలు ధర్నా.పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కలపడం పేదలకు వ్యవసాయ కూలీలకు నష్టం.ప్రజల పోరాటానికి సిపిఎం మద్దతు.సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సుజాతనగర్ లోని ఏడు గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపొద్దని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాన ఐలయ్య డిమాండ్ చేశారు. ఏడు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలపొద్దు అంటూ విలీన గ్రామపంచాయతీ ప్రజలు కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు పచ్చని మా గ్రామాలను కార్పొరేషన్ లో కలపొద్దు అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేషన్ లో ఏడు గ్రామపంచాయతీలను కలుపుతామని ప్రకటించిన తర్వాత సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు ఆందోళన చెందుతున్నారనీ అన్నారు. సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం సుజాతనగర్ మంగపేట కోమటిపల్లి లక్ష్మీదేవి పల్లి నరసింహసాగర్ నిమ్మలగూడెం గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపడం వలన ఈ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కార్మికులు చిన్న సన్న కారు రైతులు నష్టపోతారని ,అర్బన్ స్వభావం లేని ఈ గ్రామ పంచాయతీలను కార్పొరేషన్ లో కలపడం వలన ఉపాధి హామీ పథకం రైతు భరోసా పథకం వంటివి రద్దయిపోయి వ్యవసాయ కూలీలు రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ ప్రాంతంలో సుమారు ఐదువేల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు. ఉపాధి హామీ పథకం రద్దవ్వడం వలన వ్యవసాయ కార్మికుల బ్రతుకు కష్టంగా మారుతుంది.కార్పొరేషన్ ఏర్పాటు వలన ఈ ఏడు గ్రామ పంచాయతీల ప్రజలకు పరిపాలన కూడా అందుబాటులో ఉండే అవకాశం లేదు ప్రతి చిన్న పనికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్పొరేషన్ ఆఫీస్ కి రావాల్సిన పరిస్థితి ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారు. కావున పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలంటే మున్సిపాలిటీలను కార్పొరేషన్ గా అభివృద్ధి చేయడానికి సిపిఎం వ్యతిరేకం కాదని అలాగే అర్బన్ స్వభావం రాని పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కలపడం పేదలకు వ్యవసాయ కూలీలకు చిన్న సన్న కారు రైతులకు నష్టమని అన్నారు అందుకని పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కలపడానికి సిపిఎం వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శివరాంప్రసాద్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కున్సోత్ ధర్మ సిఐటియు జిల్లా నాయకులు దొడ్డ రవికుమార్ వీర్ల రమేష్ భూక్య రమేష్ తులసిరాం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాసా నరేష్ గండమాల భాస్కర్. కృష్ణ పుల్లయ్య.బచ్చలకూర శ్రీను మహిళా సంఘం నాయకులు కుమారి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 ( మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ 4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని, తిరిగి రుణాలు పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుకొత్వాలశ్రీనివాసరావుఅన్నారు.సోమవారం.పాల్వంచసహకారసంఘంకార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ నుండి 4 వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు 35 లక్షల రుణమాఫీ అయిందనీ తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకము రుణముగా ఇవ్వబడుతుందన్నారు. రైతులు సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు. సొసైటీ ద్వారా ఎం ఆర్ పి ధరలకే ఎరువులు పంపిణి చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపివేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్నసేవలనుసద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లుబుడగంరామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూధనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈఓ జి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎం రాములపై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలి




**ఇల్లంతకుంట జనవరి: 20 (మన వార్త ప్రతినిధి)**ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు అందరూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగుడా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కంబాలి రాములు పై దాడి చేసిన దుండగులను శిక్షించాలంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.ఈ సంఘటన డిసెంబర్ 21న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా ముఖ దాడికి పాల్పడ్డారు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఇంతవరకు దుండగులను అరెస్టు చేయలేదని ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది.హెచ్ఎం కంబలి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని,పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని,పాఠశాలలను కుల మత,వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు సోమవారం రోజున నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు పిలుపు మేరకు.పెద్దలింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సోమవారం రోజున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసామని,కొమ్ము రమేష్ బహుజన టీచర్స్ ఫెడరేషన్ బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తెలియజేశారు.

# ప్రధాన ఉపాధ్యాయుడి పై దాడి అసాంఘిక చర్య




**-నిరసన ప్రదర్శించిన ఉపాధ్యాయులు..**

**జహీరాబాద్, జనవరి 20 (మన వార్తా):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ ప్రధాన ఉపాధ్యాయుడు అయిన కంబళి రాములు పై జరిగిన దాడిని ఖండిస్తూ జహీరాబాద్ నియోజకవర్గ కోహీర్ మండలం దిగ్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. గత సంవత్సరం డిసెంబర్ 21 వ తేదీన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడు అయిన కె రాములు విద్యార్థులను లెక్కలు అడిగారు. సరిగ్గా లెక్కలు చెప్పని విద్యార్థులను పక్కకు నిలబెట్టిన పాపానికి, ఓ విద్యార్థిని కాలితో తన్నాడని దుష్ప్రచారం చేస్తూ కొందరు మతోన్మాదులు ప్రధాన ఉపాధ్యాయుడిపై దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. విద్యాబోధన చేస్తూ సమాజానికి జ్ఞాన వంతులను అందించడంలో ముందుండే ఉపాధ్యాయులపై ఇలాంటి దాడులు జరగడం అన్యాయమని, ఇది సభ్య సమాజం చర్య అనిపించుకోదని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే పేద ప్రజలకు న్యాయం



**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్.**

**జనవరి20బీ హన్మకొండ జిల్లాబీ పరకాల టౌన్‌బీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రోజున స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 26 నుండి అర్హులందరికీ మరో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వార్డులు 5, 6, 7, 8, 18, 19, 20 వార్డుల సభ కొత్తమున్సిపల్ కార్యాలయంలో, 3, 4, 15, 16, 17, 22 వార్డులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 1 ,2 12, 13, 14 వార్డులకు సి.ఎస్.ఐ పాఠశాలలో, 9, 10, 11, 21 వార్డులకు మాదారంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తారని తెలిపారు. రేపటి నుండి నిర్వహించే గ్రామ సభలను లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కుంకుమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు ఎక్స్ ఎంపీపీ రామ్మూర్తి చిన్నలగోనాథ్, బుచ్చు చందర్, కౌన్సిలర్స్ పంజిగిరి జయమ్మ, పసుల రమేష్, రఘుపతి గౌడ్, అనిల్, సదానందం గౌడ్, మెరుగు శ్రీశైలం, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాస్ వెంకటస్వామి, పోరండ్ల వేణు, ఒంటేరు శ్రావణ్ కుమార్, బొమ్మ కంటి చంద్రమౌళి, గడ్డం శివ, ఎండి బాబా, ఏకు బొబ్బిలి, బోచ్చు రవికుమార్, సుదమల్ల కిషోర్ కుమార్, జితేందర్, మంద సురేష్, మొగిలి, మోటం చందు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గాదే వేణు రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా



**కల్వకుర్తి.జనవరి 20 మన వార్తా ప్రతినిధి.**

గట్టు ఇప్పలపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కటింగ్ చేసి వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,మిన్నాల డేవిడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ హరికిషన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, శెట్టి రాజశేఖర్,మట్ట అంజయ్య, సొప్పరి శీను,జక్కుల మల్లేష్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏదుల శంకర్,నరేందర్ గౌడ్,నవీన్ గౌడ్,వెంకటేష్,పరమేష్ ,రఫిక్,పవన్ వాల్మీకి,జాంగిర్,రాహుల్,లక్ష్మణరావు,ఈదమయ్యా,ఊరుకొండరామచంద్రి,కృష్ణయ్య,పర్వత్ రెడ్డి,సాయిలు,నిరంజన్, సీతారాములు,నరహరి,రామ్ రెడ్డి,రంగారెడ్డి,మాణిక రెడ్డి,జంగయ్య,సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కలెక్టరేట్ ముందు ధర్నా



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గత పది సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ మడుగు నర్సింహ్మ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు , రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా మండల అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , కంచి మల్లయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం భువనగిరి ఐటిఐ దగ్గర జాతీయ రహదారి పైన అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సోమవారం రోజు అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం పెంచికల్ పహాడ్ తోపాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ రామకృష్ణాపురం ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు , జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ , అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య , కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి , కంచి మల్లయ్య , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేశం , భువనగిరి మండలం మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్ , మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు , పెంచికలపహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప , వీరవెల్లి మాజీ ఎంపిటిసి రాచమల్ల లక్ష్మి , కేర్చిపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ , సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి , ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు పాల్గొనడం జరిగింది.

# డిసీఎంఎస ద్వారా నేటి వరకు 3,50,000 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోల్లురైతులు పండించిన ధాన్యాన్ని డీసీఎంఎస ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలకు త్వరతగతిన తీసుకురావాలిరాష్ట మార్కెఫెడ్ డైరెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 20 ( మన వార్తా ప్రతినిధి)**జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ శాఖా డి సి ఎం ఎస ద్వారా నేటి వరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో సుమారు 99 కోట్ల విలువ గల 3,50,000 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస చైర్మన్కొత్వాలశ్రీనివాసరావుఅన్నారు.ఖమ్మంలోని.ఢిసిఎమ్మెస్కార్యాలయంలోసోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని 29 సెంటర్ల ద్వారా 2.56 లక్షల క్వింటాళ్లు, భద్రాద్రి జిల్లాలోని 11 సెంటర్ల ద్వారా 94 వేల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు.చేశామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని డీసీఎంఎస ద్వారా నిర్వహించే కొనుగోలు.కేంద్రాలకుతీసుకురావాలన్నారు త్వరలో , భద్రాద్రి జిల్లాల్ల రైతులు డీసీఎంఎస్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో పాలకవర్గం సభ్యులు పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, తోళ్ల కోటయ్య, మారుతీ ఏటయ్య, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సర్వే చేపట్టాలి



**-ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్..**

**-నీటితో చెరువు మునిగి ఉన్న భూములకు రైతు భరోసా వర్తించదు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా పారదర్శకంగా సర్వే చేపట్టాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్ అన్నారు. సోమవారం రోజు ఆమె యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవ్ పూర్ , మక్త అనంతారంలో రైతు భరోసా , రేషన్ కార్డు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో కలసి నిశితంగా పరిశీలించారు. మక్త అనంతారంలో నీటితో చెరువు మునిగి ఉన్న భూములకు రైతు భరోసా వర్తింపజేయడం జరగకూడదన్నారు. వ్యవ సాయానికి యోగ్యం కాని భూములను పరిశీలించారు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి మార్గదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. సర్వే నంబర్ల లోని రైతులకు సంబంధించిన పట్టా భూములను , అసైన్డ్ భూముల వివరాల నమోదు స్వయంగా పరిశీలించారు. రైతు భరోసాలు అనర్హులు పేర్లు జాబితాలో ఉండకూడదని రాళ్లు , గుట్టలు ఇండ్ల వెంచర్లు , లేఅవుట్ లు , నాలా భూముల వంటివి జాబితా నుండి తొలగించాలన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని , వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించడానికి నియమించిన టీంలు వ్యవసాయ యోగం కానీ భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్ స్పష్టంగా నమోదు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని తెలిపారు. రేషన్ కార్డు దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , మండల తహసీల్దార్ శ్రీధర్ , జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , సివిల్ సప్లై అధికారి వనజాత , మండల ప్రత్యేక అధికారి సుహాసిని సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు దీక్షకు అనుమతి ఇచ్చిన ఇవ్వకున్నా దీక్ష చేపట్టి తీరుతాం



**-కాంగ్రెస్ ను వెంటాడుతాం.. వేటాడుతాం..అన్నదాతలకు భరోసాగా పోరాటం చేస్తాం..**

**-ఆలేరు మాజీ శాసనసభ్యులు బుడిద బిక్షమయ్య గౌడ్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రైతు దీక్షకు అనుమతి ఇవ్వలేదంటేనే ప్రభుత్వం యొక్క డొల్లతనం బయటపడుతుంది.రుణమాఫీ చేయకుండా , రైతు భరోసా 15 వేలు ఇవ్వకుండా ప్రభుత్వం రైతన్నలను మోసం చేస్తుంది. నల్లగొండలో రైతుదీక్ష చేసి తీరుతాం అనుమతులు ఇచ్చిన ఇవ్వకున్న దీక్ష జరుగుతుంది.రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలి. ఎన్ని కేస్ లు పెట్టిన కాంగ్రెసు ను నిలదిస్తూనే ఉంటాం.. కాంగ్రెస్ ను వెంటాడుతాం.. వేటాడుతాం..అన్నదాతలకు భరోసాగా పోరాటం చేస్తూనే ఉంటాం. ఆలేరు మాజీ శాసనసభ్యులు బుడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.

# గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ జిల్లా (మనవార్తప్రతినిధి)జనవరి 20:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన సర్వేను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక, శాయంపేటలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి సాగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి సర్వే ఏ విధంగా జరుగుతుందని కలెక్టర్ అధికారులను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ను గురించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే అధికారులు రూపొందించిన జాబితాను ఈనెల 21వ తేదీ నుంచి జరగనున్న గ్రామసభలలో ఉంచి సభ నిర్ణయం ప్రకారం ఆమోదం తెలపాలన్నారు. లేఅవుట్ భూములు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, నాలా కింద ఉన్న భూములకు ఈ పథకం వర్తించదు కాబట్టి సాగులో ఉన్న భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు అయిన పొలం లేని పేదలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉండి 20 రోజులపాటు పనిచేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందన్నారు. గ్రామసభ ఆమోదం మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని ఉండాలని, ఒకవేళ దరఖాస్తు చేసుకోని వారైతే ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో కూడా నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని,ఎవరు కూడా గడువు అయిపోతుందని ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. అక్కడికి వచ్చిన స్థానిక మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడారు. మంగళవారం నుండి ప్రారంభమయ్యే గ్రామసభల నిర్వహణ గురించి అధికారులతో చర్చించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తుల పై విచారణ ఎలా జరిగిందని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. అన్ని గ్రామపంచాయతీలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం హెల్ప్ డెస్క్లను సంప్రదించి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసిల్దార్ సత్యనారాయణ, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు దళారులను నమ్మి మోసపోకండి




**-టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు...**

**కొత్తగూడెం, జనవరి20(మనవార్త )**

కొత్తగూడెం అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని లబ్ధిదారులెవరు కూడ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుతో పాటు ఇంకొన్ని పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని నాగా సీతారాములు హామీ ఇచ్చారు. ఇప్పటికే జరిగిన ఇందిరమ్మ కమిటీల సర్వే ఆధారంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరుగుతుందని, 21 నుండి 24 వరకు జరిగే వార్డు సభలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ తరుణంలో సంక్షేమ పథకాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా దళారులు మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తే వారి గురించి అధికారులకు, పోలీసులకు తెలియచేయాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి అవినీతి అక్రమాలు, వివక్ష లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు.

## కేటీఆర్ సేన వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి గా నియమితులైన చిర్ర సుమన్ గౌడ్



**హసన్ పర్తి (మనవార్త ప్రతినిధి)జనవరి 20:** కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెగని మనోహర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్.వర్ధన్నపేట నియోజకవర్గం కి చెందిన నాయకులు చిర్ర సుమన్ గౌడ్ ని వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి గా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ సూచించారు తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని వెల్లడించారు.

## భూములు ఇవ్వభోమని అధికారులను కలిసిన రైతులు



**జహీరాబాద్, జనవరి 20 (మన వార్తా):** నిమ్జ్ కు తమ భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమని పలువురు నిమ్జ్ బాధిత రైతులు ఉన్నత అధికారులను కలిసి వినతి పత్రాలు అందించారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని హద్నూర్ గ్రామ నిమ్జ్ భూ బాధిత రైతులు సోమవారం ఎంఆర్ఓ, ఆర్డిఓ, కలెక్టర్ లను కలిసి తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. మూడు రకాల వాతావరణానికి అనుగుణంగా ఉండే విధంగా తమ సారవంతమైన భూములు ఉన్నాయని అధికారులకు తెలిపారు. ప్రజల జీవనానికి అనుగుణంగా పంటలు పండే భూములు ప్రభుత్వం తీసుకోవద్దని అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో సూచించారు. అధికారులను కలిసిన వారిలో రైతులు షబ్బీర్ ఖాన్, నర్సారెడ్డి, మహేష్, జైపాల్ రెడ్డి, రవీందర్, సురేందర్, రాచన్న, మల్లేష్, సంగారెడ్డి, విష్ణు, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామ సభల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్




**హనుమకొండ జిల్లా (మనవార్త ప్రతినిధి )జనవరి 20 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి మంగళవారం నుండి గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆర్డీవోలు, నోడల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గ్రామసభల నిర్వహణపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభ ప్రారంభం కాగానే ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలపై గ్రామ ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు గ్రామపంచాయతీలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామసభలోనే అర్హుల జాబితాను ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామసభల నిర్వహణ ప్రక్రియకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సలహాలు, సూచనలు చేశారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

**ఇల్లంతకుంట జనవరి: 20 (మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండలంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పక్క సమాచారంతో వల్లంపట్ల గ్రామానికి చెందిన పాత అరుణ్ కుమార్ అనే నిందితున్ని రెండు వారాల క్రితం వల్లంపట్ల శివారులో పిడిఎస్ రైస్ అక్రమంగా ప్రజల నుండి కొనుగోలు చేస్తూ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కి పట్టుబడగా 1.5 క్వింటాల్స్ బియ్యం స్వాధీనపరచుకొని అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న అరుణ్ పై కేసు నమోదు చేసి సోమవారం రోజున రిమాండ్ కి పంపించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేద ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యం పక్కదారి పట్టించిన పోలీసులకి సమాచారం తెలియజేయాలని అక్రమంగా తరలించిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## లైంగికంగా వేదిస్తున్న వ్యక్తి రిమాండ్ కి తరలింపు...

**ఇల్లంతకుంట జనవరి: 20 (మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండలం లోని అనంతగిరి గ్రామానికి చెందిన ఒక వివాహిత ను బోయినపల్లి మండలం లోని కోదురుపాక గ్రామానికి చెందిన కతేరపాక దిలీప్ అనే వ్యక్తి లైంగికంగా వేదిస్తు వెంబడించి భయపెడుతున్నాడని ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో అనంతగిరి గ్రామానికి చెందిన వివాహిత రెండు వారల క్రితం పిర్యాదు ఇవ్వగా అప్పటి నుండి తప్పించుకొని తిరుగుతూ ఉండగా దిలీప్ పై ఇది వరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్లో రెండు కేసులు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదయి తప్పించుకొని తిరుగుతూ ఉండగా అతన్ని ఇల్లంతకుంట పోలీస్ సిబ్బంది సోమవారం రోజున కతేరపాక దిలీప్ అనే నిందితున్ని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ పంపించామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా మహిళలపై లైంగిక దాడులు కానీ బెదిరింపులు కానీ చేసినట్లయితే 100 డయల్ కానీ పోలీసులకి విచారణ చేయాలని తెలియజేశారు.

## గ్రామ సభలను విజయవంతం చేయాలి..



**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):** ఈనెల 26న ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలపై గ్రామాల్లో నేటి నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నామని ప్రజలు హాజరై గ్రామసభలను విజయవంతం చేయాలని జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు కోరారు.ఈనెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కొరకు ఈ నెల 21,22,23,24 తేదీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 21వ తేదీన పాపక్క పల్లి,వావిలాల, గంద్రపల్లి, తనుగుల, నాగారం,నగురం.22 వ తేదీ మడిపెల్లి,అంకుశపూర్, సాయంపేట,నాగంపేట, వేంకటేశ్వర్ల పల్లి,కొరపల్లి.23 వ తేదీన పాపయ్య పల్లి,బిజిగిరి షరీఫ్,జగ్గయ్య పల్లి, పెద్దంపల్లి, మాచనపల్లి,సైదాబాద్,24 వ తేదీన విలాసాగర్,శంభుని పల్లి కాలనీ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్త రేషన్ కార్డులకు ఈ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. తమపేరు, కుటుంబసభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్, చిరునామా, మొబైల్ నెంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభలో గ్రామస్థాయి అధికారులతో పాటు ప్రజలు పాల్గొనాలని కోరారు.

## అనారోగ్యముతో విద్యార్థిని మృతి..



**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):**
అనారోగ్యముతో పదవతరగతి విద్యార్థిని మృతి చెందిది.జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కుమారి పల్లె సంజన అనే విద్యార్థిని అనారోగ్యముతో మృతి చెందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జారినాఅంజుమ్ తెలిపారు. గత పదిహేను రోజులుగా అనారోగ్యం వలన వైద్య చికత్సలు పొందుతూ తీవ్ర అనారోగ్యానికి గురియై హన్మకొండలోని ఓ ఆసుపత్రిలో మరణించినట్లు, వారి కుటుంబ సభ్యులకు పాఠశాల తరుపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వార్డు సభలకు ప్రజలు సహకరించాలి....



**-మున్సిపల్ కమిషనర్ అయాజ్..**

**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):** ఈనెల 26న ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలపై మున్సిపాలిటీ లో నేటి నుండి వార్డు సభలు నిర్వహిస్తున్నామని ప్రజలు హాజరై వార్డు సభలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ కోరారు. ఈనెల 26వ తేదీన ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలలో భాగంగా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కొరకు ఈ నెల 21,22 తేదీలలో మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి 1,6,11,16,21,26 వార్డులలో మధ్యాహ్నం 12 గంటల నుండి నుండి,2,7,12,17,22,27 వార్డులలో సాయంత్రం 03 గంటల నుండి 3,8,13,18,23,28 22 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 4,9,14,19,25,29 వార్డులలో మధ్యాహ్నం 12 గంటల నుండి 5,10,15,20,25,30 వార్డులలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్త రేషన్ కార్డులకు ఈ వార్డు సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. తమపేరు, కుటుంబసభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్, చిరునామా, మొబైల్ నెంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వార్డు సభలో ప్రజలు పాల్గొని అధికారులకు సహకరించారని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి..



**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ పాషా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. నీతి నిజాయితీతో కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి అంకితభావంతో పనిచేస్తూ, ఎన్నో ఉద్యమాలు,అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీ సీనియర్ నాయకుడు అక్బర్ పాషా మృతి పట్ల పలువురు నాయకులు,స్నేహితులు, బంధువులు ప్రహదా సానుభూతి తెలిపారు.

## ప్రభుత్వ పథకాల్లో భాగంగా గ్రామ,వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి..



**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):**
ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్దిదారులు సద్వినియోగపరుచుకోవాలని,ఆలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని,ప్రజా ప్రభుత్వంలో పథకాల అమలుపేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కొన్నేలుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇదివరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి,వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు.నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయం చేయాలని కోరారు.

## మనవార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన



**-షైనీ విద్యాసంస్థల చైర్మన్ ముగుల కుమార్ యాదవ్...**
**- ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు...**

హనుమకొండ జిల్లా (మనవార్త ప్రతినిధి) జనవరి 20: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57 వ డివిజన్ రాంనగర్ హనుమకొండ లోని షైని విద్యాసంస్థలో మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను షైనీ విద్యాసంస్థల చైర్మన్ ముగుల కుమార్ యాదవ్ ఆవిష్కరించి, కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో ఎల్లప్పుడూ ముందుండాలని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచెయలని కోరారు.అదేవిదంగా ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరహరి శేషు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా మనవార్తదినపత్రిక వుంది అని కొనియాడారు.అనంతరం మన వార్త దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీకాంత్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎర్రబొజ్జరమేష్, తరుణ్, రామంచ శివ, తిరుపతి తదివరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలి




**-డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి...**
**-నల్ల వ్యాధులతో నిరసన...**

**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):**
గత డిసెంబర్ 21న మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి ప్రధానోపాధ్యాయులు విచక్షణారహితంగా మూకదాడికి దిగారు. వారిపై ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు . దీనికి వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలుపుటకు విద్యా పరిరక్షణ కమిటి మరియు ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా సోమవారం జమ్మికుంట మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లతో విధులకు హాజరయి భోజన విరామ సమయంలో తమ నిరసనను తెలియజేసారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ ఈ మధ్య కొందరు వ్యక్తులు ఉపాధ్యాయుల తప్పు లేకున్నా పాఠశాలలలోకి చొరబడి మూక దాడులకు దిగుతున్నారని , అటువంటి సంఘటనల వలన విద్యార్థులకు , తల్లిదండ్రులకు , సమాజానికి తప్పుడు సంకేతాలు , తప్పుడు సందేశాలు వెళ్తాయని దీని వలన ఉపాధ్యాయులపై ఉన్న గౌరవం తగ్గుతుందని,విద్యావ్యవస్థ నాశనమైతదని భవిష్యత్ సమాజం దెబ్బ తింటుందని , ఆందోళన వ్యక్తం చేసారు.చట్ట వ్యతిరేకంగా మూక దాడులకు దిగిన వారిని అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## క్వింటాల్ పత్తి రూ. 7350..

**జమ్మికుంట, జనవరి 20( మన వార్త):**
జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ లో సోమవారం క్వింటాల్ పత్తి ధర రూ .7350 పలికింది.మార్కెట్ యార్డుకు 30 వాహనాలలో 311 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ట ధర రూ.7350, కనిష్ట ధర రూ .6800 పలికింది. గన్ని సంచులలో ఆరుగురు రైతులు 08 క్వింటాల పత్తిని అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ఠ ధర రూ.6500, కనిష్ఠ ధర రూ. 6300 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను మార్కెట్ కార్యదర్శి మల్లేశం పర్యవేక్షించారు. తేమ లేకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.